క్లుప్తంగా

వరి పొలాలకు సాగునీటి సమస్య లేదు



విజయవాడరూరల్: విజయవాడ రూరల్ మండలంలో వరి పంటపొలాలకు సాగునీటి సమస్య లేదని మండల వ్యవసాయాధికారి బి.రంగనాథ్‌బాబు తెలిపారు. నున్న గ్రామంలో వరి పంటపొలాలను ఆయన వ్యవసాయ సహాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. గ్రామంలోని పుల్లయ్య, జంగమవాని, బూరుగల చెరువులకు పోలవరం కాలువ నీటిని నింపడంతో చెరువులు పుష్కలంగా వున్నాయని అన్నారు. ఏలూరు రోడ్డు వైపు రైవస్ కాల్వకు, ఏలూరు కాల్వల్లో నీరు ప్రవహిస్తోందని చెప్పారు. కాబట్టి సాగునీటి సమస్య వుండబోదని పేర్కొన్నారు.

నేవీ రంగంలో ఉన్నత ఉద్యోగావకాశాలు

రామవరప్పాడు: ఇండియన్ నేవీ భారత రక్షణ రంగంలో ఉన్నత ఉద్యోగావకాశాలు ఉన్నాయని వీటిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కమాండర్ దీపక్ యాదవ్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నేవీ రంగంలో ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ యాదవ్ మాట్లాడుతూ నేవీ రంగంలో ఉద్యోగావకాశాలు, విద్యార్హత అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నేవీ బృంద సభ్యులు దుష్యంత్, జయ, సునీల్ సోని, రజనీష్, లలిత్ కుమార్, లోకేంద్ర, 8 ఎ నేవీ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం తాయారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాలను ఎండగట్టాలి



ఉయ్యూరు: చంద్రబాబు మోసాలను ఎండగట్టి ప్రజలను చైతన్యం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు తెనాలి పద్మావతి అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో వార్డు కౌన్సిలర్ రాజులపాటి చిన్ని, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజులపాటి రామచంద్రరావు ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జంపాన పూర్ణిమ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు తెనాలి పద్మావతి, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాంలను గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెనాలి పద్మావతి మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి, అక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాసగౌడ్, కోఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, ఏఎంసీ డైరెక్టర్ ఆరేపల్లి నాగరాజు, పెద్దముత్తా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అనగాని శంకర్, జంపాన చింతయ్య, నాయకులు రవి, భువనేశ్వరి, సుధాకర్, వెంకటేశ్వరరావు, నరసింహారావు పాల్గొన్నారు.

370 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు ఎస్సార్కే కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, విన్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఏకాంబరం నాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బి.చిన్ని ప్రారంభించారు. శిబిరంలో వైద్యులు నిషాంత్ జనార్దన్ రాజు తన సిబ్బందితో కలిసి 370 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



కంకిపాడు: రోడ్డు నిర్మాణ పనులు సమర్థంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులోని 6వ వార్డులో రూ.20లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత రహదారుల పనులను గురువారం ఆయన పరిశీలించారు. త్వరితగతిన రహదారులను పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మరియబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిగడప డంపింగ్ యార్డుకు మోక్షం



తాడిగడప వద్ద రోడ్డు పక్కనే డంపింగ్ యార్డు,(నాడు)



తాడిగడపలో తొలగించిన డంపింగ్ యార్డు(నేడు)

- చెత్త కుప్పలు తొలగింపు
- పరిశుభ్రంగా మారిన యార్డు ప్రాంతం

పెనమలూరు: తాడిగడప గ్రామంలో డంపింగ్ యార్డుకు మోక్షం లభించింది. గత టీడీపీ పాలకుల హయాంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న డంపింగ్ యార్డును ఎట్టకేలకు తొలగించారు. వివరాల్లోకి వెళితే తాడిగడప–పెదపులిపాక గ్రామ ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ స్థలంలో తాడిగడప గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో(గత టీడీపీ పాలనలో) గ్రామంలోని చెత్త తీసుకు వచ్చి రోడ్డు పక్కనే వేసేవారు. దీంతో ఈ ప్రాంతం డంపింగ్ యార్డుగా మారింది. ఆ తరువాత తాడిగడప మున్సిపాలిటీగా అవతరించిన తరువాత తాడిగడపతో పాటు పలు ప్రాంతాల నుంచి చెత్త తీసుకు వచ్చి ఈ ప్రాంతంలో డంప్ చేసేవారు. దీంతో రహదారి పక్కన చెత్త కుప్పలతో పరిస్థితులు అధ్వానంగా మారాయి. వర్షం పడితే తీవ్ర దుర్గంధం వచ్చేది. డంపింగ్ యార్డులో చెత్తకు మంట పెట్టడంతో పొగలు వచ్చి రోడ్డుపై ప్రయాణం చేసేవారు ప్రమాదాలకు గురయ్యేవారు. తాడిగడప ప్రాంతంలో డంపింగ్ యార్డుకు మున్సిపాలిటీ నుంచి రోజుకు 60 టన్నుల చెత్త సేకరిస్తే అందులో తాడిగడప ప్రాంతం నుంచే 20 టన్నుల వరకు చెత్త వచ్చేది. తాడిగడప డంపింగ్ యార్డు చెత్త కుప్పలతో పేరుకుపోవటంతో స్థానికుల నుంచి నిరసన తలెత్తింది.ఈ పరిస్థితుల్లో తాడిగడపలో వచ్చిన చెత్త ఎక్కడ వేయాలనేది సమస్యగా తలెత్తింది.

ఆటోనగర్‌కు తరలింపు...

తాడిగడప వాసులు ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డు సమస్యను పరిష్కారం చేయటానికి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి చొరవ చూపారు. ఆయన ఆదేశాలతో తాడిగడప మున్సిపల్ కమిషనర్ ప్రకాశరావు తాడిగడపలో డంపింగ్ యార్డు తొలగించారు. తాడిగడపలో సేకరిస్తున్న చెత్తను రోజుకు రూ.25 వేలు ఖర్చు చేసి ఆటోనగర్‌కు తరలిస్తున్నారు. అక్కడి నుంచి గుంటూరు జిందాల్ ఫ్యాక్టరీకి లారీల్లో పంపిస్తున్నారు. చెత్త సేకరణ, గుంటూరుకు తరలింపు తాడిగడప మున్సిపాలిటీకి ఆర్థిక భారంగా ఉన్నప్పటికీ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీ భరిస్తోంది. తాడిగడప డంపింగ్ యార్డు వద్ద చెత్త వేయనీయకుండా మున్సిపాలిటీ పహారా ఏర్పాటు చేసింది.

ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వ లక్ష్యం



నెప్పల్లిలో రోగులకు మందులు అందజేస్తున్న ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకీబాబు



పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్ శీలం రంగారావు



వీరవల్లిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కంకిపాడు: ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు బాకీబాబు అన్నారు. మండలంలోని నెప్పల్లి జెడ్పీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ సుందర్‌కుమార్, డాక్టర్ సుధాప్రసూజ, డాక్టర్ నిఖిత, డాక్టర్ కౌసల్య, డాక్టర్ ప్రణవ్‌రాఘవ్, ఆప్తాలమిక్ ఆఫీసర్ వివి రాజేష్‌కుమార్‌లు రోగులకు వైద్య సేవలు అందించారు. 567 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు వైద్య సేవలను వినియోగించుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, ఎంపీడీఓ అనూష, తహసీల్దార్ పీఎస్‌వీ ప్రసాద్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి, సొసైటీ చైర్మన్ కొణతం గిరిబాబు, నాయకులు నెరుసు సతీష్, గిరిధర్, శ్రీనివాసరావు, కామేశ్వరరావు, వెంకటరమణ, మండవ కిషోర్, సుబ్బారావు, గుజ్జుల కోటేశ్వరరావు, ఈడ వెంకటేశ్వరరావు, వీఆర్‌ఓ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నెప్పల్లిలో ప్రపంచ దృష్టి దినోత్సవం...

కంకిపాడు: మండలంలోని నెప్పల్లి గ్రామంలో ప్రపంచ దృష్టి దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కళ్ళ సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కళ్లను నిర్లక్ష్యం చేస్తే జీవితం దుర్భరంగా మారుతుందన్నారు. లవ్ యువర్ ఐస్ నినాదంతో ఈ ఏడాది ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని జరుపుకోవాలని అంతర్జాతీయ సంస్థలు పిలుపునిచ్చాయని తెలిపారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని వక్తలు పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నాగజ్యోతి ఆదేశాలతో అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, ఎంపీడీఓ అనూష, తహసీల్దార్ ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ సుందర్‌కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ రాజేష్‌కుమార్, మండవ కిషోర్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం

హనుమాన్‌జంక్షన్ రూరల్: రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామగ్రామాన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పలువురు ప్రజాప్రతినిధులు కొనియాడారు. బాపులపాడు మండలం వీరవల్లిలోని ఆర్పీహెచ్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాన్ని సర్పంచ్ పిల్లా అనిత ప్రారంభించారు. వీరవల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి నేతృత్వంలోని వైద్యుల బృందం 608 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. మరో 201 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జయరాజు, బాపులపాడు జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, ఎంపీడీవో కె.జోగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు దూసరి నిర్మల, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి థెరిస్సా, వైఎస్సార్ సీపీ నాయకులు గూడవల్లి రత్న సుధాకర్, కోడెబోయిన బాబి, ఆత్మూరి బాలాజీ, మోర్ల ఆంజనేయులు, గండి చిన్నారావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ వైద్య సేవలు

రామవరప్పాడు: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలు అందిస్తున్నారని నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు రామానగర్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు.శిబిరంలో సుమారు 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రకాష్ నాథ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అధిక బరువుతో కీళ్ల నొప్పులు



కానూరులో ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవం

పెనమలూరు: అధిక బరువుతో కీళ్ల నొప్పులు వస్తాయని డాక్టర్ స్టాలిన్‌చౌదరి అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ కీళ్ల నొప్పుల దినోత్సవం నిర్వహించారు. కీళ్ల నొప్పుల నివారణకు పచ్చని ఆకుకూరలు, అల్లం, చిక్కుడు గింజలు, పీచు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కానూరులో 600 మందికి కంటి పరీక్షలు..

కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులు, సిబ్బంది 600 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు చేశారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా మాక్స్ విజన్ ఐ ఆస్పత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో నిర్వహించనున్న దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరి, చైర్మన్ బోయిన భాను ప్రదీప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయంలో ఈనెల 15 నుంచి 23 వరకు దసరా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులు మత్తె కిరణ్ కుమార్, వేమినేని రజిత, అంగిరేకుల సునీత, దొండపాటి అచ్చుతరావు, శిఖాకొల్లి యలమందయ్య, కాకాని ప్రశాంతి పాల్గొన్నారు.

'విగ్రహ ధ్వంసం టీడీపీ గూండాల పనే'

కంకిపాడు: మహానేత వైఎస్సార్ విగ్రహం ధ్వంసం టీడీపీ గూండాల పనేనని వైఎస్సార్ సీపీ నేతలు స్పష్టం చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకీ బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు మద్దాలి రామచంద్రరావులు విలేకరులతో మాట్లాడారు. ఉప్పలూరు గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని కొందరు టీడీపీ గూండాలు ధ్వంసం చేశారని ఆరోపించారు. పోలీసులు కేసు విచారణలో జాప్యం చేయకుండా నిందుతులను త్వరితగతిన అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

గొల్లనపల్లి హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన డీఈవో



విద్యార్థి బాలస్వామికి పంచసూత్ర లేఖ అందిస్తున్న డీఈవో తాహెరా సుల్తానా, హెచ్‌ఎం జగదీశ్వరరావు

గన్నవరంరూరల్: మండలంలోని గొల్లనపల్లి జెడ్పీహైస్కూల్‌ను డీఈవో తాహెరా సుల్తానా గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సంక్షేమ పథకాలను విద్యార్థులు సమర్థంగా వినియోగించుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. అదనపు బోధనా తరగతుల తీరును పరిశీలించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ పాఠశాల విద్యార్థి బాలస్వామికి పంపిన పంచసూత్ర లేఖను అందించారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుంటూ 6వ తరగతి విద్యార్థిని చుండూరు సౌమ్య తాను టీచర్ కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేయగా అభినందించి, ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. అంగలూరు డైట్ కళాశాల ఉపన్యాసకుడు పి.లలితామోహన్ విద్యార్థుల ప్రగతిని ప్రశంసించారు. హెచ్‌ఎం కేవీఎస్ జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు వైద్య సేవలు

గన్నవరంరూరల్: మండలంలోని వీరపనేనిగూడెం ఎంపీపీ స్కూల్ ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచ్ ఆరేపల్లి జేజమ్మ అధ్యక్షతన ఎంపీపీ అనగాని రవి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. ఇంత వరకూ ఎప్పుడూ జరగని విధంగా వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాల్లోకి తేవడమే కాక గడపగడపకు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో ఆయనను మరలా సీఎం చేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు నందిపాటి పద్మావతి, ఉపసర్పంచ్ బండి నాగసాంబిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆత్కూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మనోహర్‌రెడ్డి, ఎంపీడీవో ఇ.సత్యకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీరున్నిసా, వైఎస్సార్‌సీపీ నాయకులు నందిపాటి సుబ్బారెడ్డి, ఆరేపల్లి వెంకటేశ్వరరావు, బండి సాంబిరెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన



పెనమలూరు: క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ ఎన్.ప్రకాశరావు అన్నారు. కానూరు అశోక్‌నగర్‌లోని రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రొమ్ము క్యాన్సర్‌పై బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారికి కమిషనర్ ప్రకాశరావు సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో అన్నే శివనాగేశ్వరరావు, శంకర్‌బాబు, డాక్టర్ పద్మజ, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిద్ధార్థ కాలేజీని సందర్శించిన నేవీ అధికారుల బృందం

పెనమలూరు: కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీని నేవీ అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ సీడీఆర్ అరుణ్‌రోష్ విద్యార్థులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఈశాన్య రాష్ట్రలను అనుసంధానం చేయడానికి ఔట్రీచ్ కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. మహారాష్ట్రలోని నావాల ఐఎన్‌ఎస్ శివాజీ నుంచి సిక్కిం రాష్ట్రం వరకు 6500 కిలోమీటర్లు నేవీ బృందం పర్యటిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు దేశ సమగ్రతకు, ఐకమత్యానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేవీ అధికారులు ఆదిత్య, అక్షయ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొండపల్లి శివాజీబాబు,డాక్టర్ శ్రీలక్ష్మీ ,విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వంలో అర్హతే కొలమానం



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

ఉయ్యూరు: సంక్షేమ ప్రభుత్వంలో రాజకీయాలకు తావులేదని, అర్హతే కొలమానంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధిని వివరించి సంక్షేమ పాలనపై ప్రజాభిప్రాయం సేకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో పక్క అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉయ్యూరు పట్టణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), వైస్ చైర్మన్‌లు సోలే సురేష్‌బాబు, అర్షతున్నీసా బేగం, కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబుకలాం, కౌన్సిలర్లు గోన మదన్, కూరాడ వెంకటలక్ష్మి, తెనాలి పద్మావతి, డాక్టర్ జంపాన పూర్ణిమ, ఎండీ బేగ్, నాయకులు దాసు శ్రీనివాసరావు, అబ్దుల్ గఫూర్, అహ్మద్ ఖాన్, రమేష్, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సేవా భావం అభినందనీయం



తండాలలో పంచేందుకు విద్యార్థులు సేకరించిన దుస్తులు చూపుతున్న వీసీఎస్‌టీఏ ప్రతినిధులు

గన్నవరంరూరల్: విద్యార్థులు చిన్ననాటి నుంచే సేవా భావం అలవాటు చేసుకోవాలని విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ కన్వీనర్ గోన సాంబశివరావు చెప్పారు. మండలంలోని ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌లో గురువారం సింగ్‌నగర్ డివిజన్ అధ్యక్షురాలు షేక్ జాకీరా సుల్తానా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాడేరు ఏజన్సీ ప్రాంతంలో ఉన్న తండాలలో నివసించే పేదలకు ఉచితంగా దుస్తులు అందజేయడానికి సేకరించటం గొప్ప విషయమన్నారు. అసోసియేషన్ ముందుగా ఆ తండాలు సందర్శించి ఎవరికి ఎన్ని దుస్తులు కావాలో సర్వే చేసి వారికి సరిపడా దుస్తులు ప్యాకింగ్ చేసి అందజేయటం అభినందనీయమన్నారు. లక్ష్మి, అజయ్ కరుణాకర్ దంపతులు 50 జతలు కొత్త బట్టలు అందజేశారని గవర్నింగ్ బాడీ సభ్యులు షేక్ ఇమాం ఆరుమళ్ల మోహన్‌రెడ్డి తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు టి.శ్రీనివాసరావు, జి.స్లీవ, అవుతు అనురాధ, మాధవి, అవుతు మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల సముదాయం సిద్ధం



సావరగూడెంలో నిర్మాణం పూర్తయిన సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్‌ల సముదాయం

ఒకే ప్రాంగణంలో అన్ని రకాల ప్రభుత్వ సేవలు



మా గ్రామంలో ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తయింది. దీంతో ప్రజలకు ఒకే చోట అన్ని సేవలు లభించేందుకు మార్గం ఏర్పడింది. సావరగూడెం, జక్కులనెక్కలం గ్రామాల ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం ఈ సముదాయం నెలకొల్పటం ఎంతో సంతోషకరం.

–అట్ల నాగేశ్వరరావు, సావరగూడెం సర్పంచ్

గన్నవరం రూరల్ : మండలంలోని సావరగూడెం గ్రామంలో విశాల ప్రాంగణంలో ఒకే చోట గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ నిర్మాణమయ్యాయి. ఆధునిక వసతులతో ప్రజలకు సేవలందించేందుకు భవనాలు సిద్ధం చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వెనుక వైపు ప్రభుత్వ స్థలంలో వీటిని నిర్మించారు. సావరగూడెం గ్రామంలో 1290 మంది, జక్కులనెక్కలం గ్రామంలో 930 మంది జనాభా ఉన్నారు. ఈ రెండు గ్రామాలకు సావరగూడెంలో నిర్మాణమైన ప్రభుత్వ కార్యాలయాలు సేవలందించనున్నాయి. సచివాలయం నిర్మాణానికి రూ.43.6 లక్షలు, ఆర్‌బీకే నిర్మాణానికి రూ.23.94 లక్షలు, వెల్‌నెస్ సెంటర్ నిర్మాణానికి రూ.20.8 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. తుది దశ పనులు పూర్తయితే ఈ భవనాలు అందుబాటులోకి వచ్చి రెండు గ్రామాల ప్రజలకు సేవలందించనున్నాయి.

ఫార్మా అవార్డు సాధించిన విజయ ఫార్మసీ విద్యార్థిని



రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న సుమయ

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు విజయ ఫార్మసీ కళాశాలలో 2017–23 సంవత్సరంలో ఫార్మా–డీ విద్య అభ్యసించిన సుమయ సలీం ఫార్మా డీ విభాగంలో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ నుంచి ప్రథమ ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఔషధ మండలి వారు ఫార్మా విద్యారంగంలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన సుమయ సలీంకు ఫార్మా అవార్డు 2023 అనే కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుమయ సలీంను అధ్యాపక బృందం, కళాశాల చైర్మన్ బీఎస్ అప్పారావు, కార్యదర్శి శ్రీకృష్ణ, ప్రిన్సిపాల్ కె.పద్మలత అభినందనలు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

అసిస్టెంట్ కమిషనర్ అభినేష్



కానూరు మురళీనగర్‌లో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ అభినేష్

పెనమలూరు: జగనన్న ఆరోగ్య సురక్షలో ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తాడిగడప మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ కె.అభినేష్ అన్నారు. కానూరు మురళీనగర్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డు సచివాలయాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరాన్ని కమిషనర్ ఎన్.ప్రకాశరావు సందర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు చాంద్‌బాషా, బాలకృష్ణ, శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం..

రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని పెదపులిపాక గ్రామ సర్పంచి గుంటూరు శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునీతాశర్మ, తహసీల్దార్ కట్టా వెంకటశివయ్య పాల్గొన్నారు.